రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## డిగ్రీ కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

**ఇబ్రహీంపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:** ఇబ్రహీం పట్నం వినోబానగర్‌లో నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అం దుబాటులోకి తీసుకరావాలని ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభు, ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం డిగ్రీ కళాశాల ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి రెండు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీనిచ్చారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాల ఉపాధ్యాయ బృందం

## బహుజనులకు రాజ్యాధికారం రావాలి

**షాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** బహుజనులకు రాజ్యాధికారం రావాలని బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయానంద రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శిగా కర్రె శ్రీశై లంను ఏకగ్రీవంగా ఎన్నుకుని ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం దిశగా పోదామన్నారు. కర్రె శ్రీశైలం మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ బర్క కృష్ణ, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రాజమహేంద్రవర్మ, కార్యదర్శి సుధాకర్, నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్, రవికుమార్, సతీష్, రమేష్, శ్రీశైలం, చందు, యాదయ్య, కృష్ణ ఉన్నారు.



## జిల్లా వ్యాప్తంగా నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త**

ఈ నెల 20,21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నెల 20,21 తేదీల్లో రెండు రోజుల పాటు ప్రత్యేకంగ ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్హులైన యువతీ, యువకులు ఇతరులు ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగ 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ప్రతి ఒక్కరు ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బంది ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ 10ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని చేయించాలన్నారు. ఓటరు నమోదు కోసం ప్రత్యేకంగ శిబిరాలు జిల్లాలో ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదుకు, చిరునామా తదితర సవరణల గురించి జిల్లాలో రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపియన్స్ ఏర్పాటు చేసినట్లు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని, బూత్‌లేవల్ అధికారులు (బిఎల్ఓలు) పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటరు జాబితా సంబంధిత ఫారం-(6,8)లతో ఈ రెండు రోజుల పాటు ఉయదం 10గంటల నుంచి సాయంత్రం 5వరకు అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటరు నమోదుకు, ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరొక పోలింగ్ కేంద్రానికి మార్పు సవరణలు ఇతర అభ్యంతరాలపై ధరఖాస్తులు స్వీకరిస్తారని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గౌతమ్ కోరారు.

## చెరువులో గల్లంతైన వ్యక్తి మృతి : ఎస్ఐ

**పెద్దేముల్, జనవరి 19, ప్రభాతవార్త:** చేపల వేట కోసం వెళ్ళిన వ్యక్తి గల్లంతై మృతి చెందిన సంఘటన పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన గోకరి రాములు (60) అతనితో పాటు తాడి ఆశప్ప, నీరటి శ్రీనివాస్ ముగ్గురు వ్యక్తులు కలిసి స్థానిక ఆసిరెడ్డి చెరువులో చేపలు పట్టడానికి వెళ్ళారు. గోకరి రాములు చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోగా అతడి కోసం గ్రామస్థులు ఫైర్ డిజాస్టర్ మేనెజ్‌మెంట్ , కోటపల్లి ప్రాజెక్టుకు సంబందించిన గజ ఈతగాళ్ళ సహ యంతో గురువారం సాయంత్రం 6 గంటల వరకు వెతికిన లభించలేదని అన్నారు. శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో అతడి మృతదేహం లభ్యమైంది. మృతుడి కుమారుడు గిడ్డ బాల్‌రాజ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## వైద్యం వికటించి విద్యార్థిని మృతి

**దోమ, జనవరి 19 ప్రభాతవార్త** వైద్యం వికటించి విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాలెపల్లి గ్రామంలో శుక్రవారం నాడు జరిగింది. కుటుంబీకులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలెపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య కూతురు లక్ష్మి (17) పర్గి మండలములోని జాఫర్‌పల్లి మాడల్ జూనియర్‌కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. సంక్రాంతి సెలవులకు తన స్వంత గ్రామానికి వచ్చిన లక్ష్మిసంక్రాంతి పండుగ తరువాత కొంత అనారోగ్యంతో బాధపడింది. ఆసుపత్రికి చూపెట్టుకుందామని దోమ గ్రామంలోని ఆర్ఎంపి వైద్యున్ని సంప్రదించారు.వైద్యుడు చికిత్స జరిపిన మందులు వాడమని ఇంటికి పంపించాడు. గురు వారంరాత్రి మందులు వాడిన తరువాత మొఖం, శరీరం వాపు రావడంతో పర్గి ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. అప్పటికే మృతి చెందినదని పర్గి ఆసుపత్రి వైద్యులు తెలియ జేశారు. గడువుదాటిన మందులు వాడటంవల్ల,వైద్యం వికటించి లక్ష్మి మృతి చెందినదని డాక్టర్లు తెలిపారు.చెతికి వచ్చిన కూతురు మరణించడముతోతల్లితండ్రులు కన్నీటి పర్యంతమైయ్యారు.

## ఓటరు నమోదు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 19 ప్రభాత వార్త :** ఓటరు నమోదు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ దిశగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ, నేడు,రేపు నిర్వహించే ఓటరు నమోదులో 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ,యువకులు తప్పని సరి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటు ఓటరు ముసాయిదా జాబితాను పరిశీలించి ఏవైనా మార్పులు, చేర్పులు, సవరణలు,తొలగింపులు చేపట్టాల్సి ఉన్నట్లయితే ఫారం 7,8 ద్వారా సరి చేసుకునేలా చూడాలన్నారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు జాబితాలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బూత్ లెవల్ అధికారులకు సూచించారు.

## ఓటర్ నమోదుపై అవగాహన కల్పించాలి

### తహసీల్దార్ ప్రభులు

**చౌడపూర్ జనవరి19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాల బిఎల్ఓలు,రాజకీయ పార్టీల నాయకులతో శుక్రవారం చౌడపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ,తహసీల్దర్ ప్రభులు ఆధ్వర్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.తహసీల్దార్ ప్రభులు మాట్లాడుతూ...బిఎల్‌వోలు శని,ఆదివారాలలో పోలింగ్ బూతుల వారిగా కొత్తగా ఓటర్ నమోదు,ఓటరు సవరణలు ,అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి,18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు లింగప్ప,వెంకటగిరి,జగన్,ఎల్ఓలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై దృష్టిని కేంద్రీకరించాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శశాంక, సంబంధిత అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 19 ప్రభాతవార్త :** ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా 18,19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ కె.శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా అంశాలపై దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు ఫారాలను పూర్తిచేస్తామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి బుధవారం అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో గురువారం జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీల వారితో సమావేశం నిర్వహిస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత జిల్లా ఈఆర్వోలతో కలెక్టర్ శశాంక సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ నెల 20,21 తేదిలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా 18 ఏళ్లు పూర్తి చేసుకున్న యువతీ,యువకులందరూ తప్పని సరిగా ఓటరు నమోదు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చూపాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నిర్ణీత 6,7,8 దరఖాస్తు ఫారాలతో అధికారులు,సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఓటరు ముసాయిదా జాబితాలో ఏవైనా మార్పులు చేర్పులు, సవరణలు,తొలగింపులు చేపట్టాల్సి ఉన్నట్లయితే వాటిని సరిచేసుకునేలా చూడాలన్నారు. ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల సందర్భంగా గుర్తించిన అంశాలను పరిగణలోకి తీసుకుని డూప్లికేట్ ఓటర్లు, మృతి చెందిన ఓటర్లను, సిమిలర్ ఫోటో ఎంట్రీ, డెమోగ్రాఫికల్ సిమిలరన ఎంట్రీ ఓటర్లను గుర్తించడం జరిగిందని,అలాంటి వారికి నోటీసులు పంపించి ఓటరు జాబితా నుండి అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. తుది జాబితాలో ఏ ఒక్క డూప్లికేట్ పేరు ఉండకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని సూచించారు.కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల కోసం సమగ్ర వివరాలతో జాబితాను పంపించాలని ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా నివాస ప్రాంతానికి రెండు కిలోమీటర్లకు పైబడి దూరంలో పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లయితే, వాటి వివరాలు తెలియజేయాలని సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 25న విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించాలని ఈఆర్వోలను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, భూపాల్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీవోలు,సూరజ్‌కుమార్, సాయిరామ్, శ్రీనివాస్, మల్లయ్య, అనంతరెడ్డి, ఎన్నికల విభాగం అధికారి సైదులు, డిప్యూటీ తహసీల్దార్ బిఎస్.కుమారి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

## యువ ఓటర్లపై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్,జనవరి 19, ప్రభాతవార్త: ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా 18, 19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా 18 ఏళ్ళు పూర్తి చేసుకున్న యువతీ, యువకులందరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నిర్ణీత 6,7,8 దరఖాస్తు ఫారాలతో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఓటరు ముసాయిదా జాబితాలో ఏవైనా మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులు చేపట్టాల్సి ఉన్నట్లయితే, వాటిని సరిచేసుకునేలా చూడాలన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా గుర్తించిన అంశాలను పరిగణలోకి తీసుకొని డూప్లికేట్ ఓటర్లు, మృతి చెందిన ఓటర్లను, సిమిలర్ ఫోటో ఎంట్రీ, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీ ఓటర్ల ు గుర్తించడం జరిగిందని తెలిపారు. అలాంటి వారికి నోటీసులు పంపించి ఓటరు జాబితా నుండి అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. తుది జాబితాలో ఏ ఒక్క డూప్లికేట్ ఓటరు పేరు ఉండకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని సూచించారు. కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల కోసం వెంటనే ప్రింటింగ్ కోసం సమగ్ర వివరాలతో జాబితాను పంపించాలని ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా నివాస ప్రాంతానికి రెండు కిలోమీటర్లకు పైబడి దూరంలో పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లయితే, వాటి వివరాలు తెలియజేయాలని సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 25 న విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, వికారాబాద్, తాండూర్ ఆర్డీవోలు విజయకుమారి, శ్రీనివాసరావు ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సును తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

## భూసమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా భూములు సర్వే చేయాలి

### భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న గడిగె గజేందర్‌గౌడ్

**షాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యలు పరిష్కారం అయ్యేందుకు ప్రభుత్వం వెంటనే భూములకు సర్వే నిర్వహించాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని నాగర్‌గూడ సమీపంలో గల శ్రీకృష్ణ దేవాలయం ప్రాంగణంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి నరేందర్‌రెడ్డిలతో కలిసి జిల్లాస్థాయి రైతుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో భూసమస్యలతో వేగిపోతుందని, ధరణి పేరుతో గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుత ప్రభుత్వం వెంటనే భూముల సర్వే నిర్వహించి టైటిల్ గ్యారంటి ఇవ్వాలన్నారు. కమతాల ఏకీకరణ చేస్తే 80శాతం వరకు భూసమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై భారతీయ కిసాన్ సంఘ్ దశాబ్దాల కాలంగా పోరాటం చేస్తుందన్నారు.

రైతులు ప్రధానంగా విద్యుత్, రెవెన్యూ, మార్కెటింగ్ సమస్యలను ఎదుర్కొంటున్నాయన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే రైతులందరు సంఘటితం కావాలన్నారు. సంఘటితం కావాలంటే ప్రతి గ్రామం నుండి సభ్యత్వం కావాలన్నారు. 18 ఏళ్లు దాటిన స్త్రీ, పురుషులు ఎవరైన సభ్యులుగా చేరాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి రైతుల ందరూ సంఘటితం కావాలన్నారు. షాబాద్, చేవెళ్ల, శంషాబాద్, మొయినాబాద్, శంకర్‌పల్లి, కొందుర్గ్, చౌదరిగూడ, షాద్‌నగర్ మండలాల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి, ఆగిరెడ్డి, పెంటారెడ్డి, పాండురంగం చంద్రమౌళి, జంగయ్య, రాంచెంద్రయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి


**వికారాబాద్,జనవరి 19, ప్రభాతవార్త:** రాబోవు పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ, ఓటర్ నమోదు, సవరణల పై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలను రాజకీయ పార్టీల సహకారంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా పార్లమెంటు ఎన్నికలలో సహకరించాలని కోరారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఈనెల 20,21 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు జాబితాలతో ఎల్ఓ లు అందుబాటులో ఉంటారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేందుకు, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. జిల్లాలో ప్రకటించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురితమైనందున ఇందులో ఏమైనా అభ్యంతరాలు, సవరణలు ఉంటే ఈనెల 22వ తేదీ వరకు తెలియజేయాలన్నారు. మార్పులు చేర్పులు, షిఫ్టింగులు, ఓటరు నమోదుకు ఫామ్ 6,7,8 ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీ నారాయణ, ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్ శశాంక



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 19 ప్రభాతవార్త :** ఈ నెలాఖరు వరకు సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనంలో సమావేశ మందిరంలో సి.ఎం.ఆర్ మిల్లింగ్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కె.శశాంక పౌర సరఫరాల అధికారులు, సంస్థ మేనేజర్, మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెలాఖరు వరకు మిల్లర్లకు కేటాయించిన లక్ష్యం మేర సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. సీఎంఆర్ ప్రక్రియపై పౌర సరఫరాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇంకకూ జాప్యానికి తావు లేకుండా మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న మిల్లర్ల నుండి త్వరితగతిన మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయుటకు ఇతర మిల్లులకు కేటాయింపు చేయాలని పౌర సరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, పౌర సరఫరాల అధికారి మనోహర్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ విజయలక్ష్మి, మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు

### జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల చర్యలు

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త**

పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగ అన్ని రకాల ఏర్పాట్లు చర్యలు తీసుకుంటున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నగరం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఈఆర్ఓలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనటం జరిగింది. రాష్ట్రంలో త్వరలో పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రకాలుగ ఏర్పాట్లు చేసి సిద్ధంగ ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు, సలహాల ప్రకారం జిల్లా వ్యాప్తంగ అధికార యంత్రాంగం ఎన్నికలకు సంబంధించి సిద్ధంగ ఉన్నట్లు, అవసరమైన ఏర్పాట్లను కూడ చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగ ఎన్నికలకు సంబంధించి ఫారం-6,7,8లను ఈ నెల 22వ తేదీ వరకు పూర్తి చేస్తామని కలెక్టర్ గౌతమ్ వివరించారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి కూడ జిల్లాలోని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధికి సంబంధించి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుకుని పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని అధికారుల ద్వార అందజేయటం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగ ఈ నెల 20,21తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ లేవల్ అధికారులు ఉండేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఈఆర్ఓలు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్,అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, అధికారులు

# పబ్బుల్లో అభద్రత



నేరం అవుతుంది. లోపలి సంగీతం బయటకు వినిపించకుండా ఉండేందుకు శాశ్వత నిర్మాణాలు చేపట్టాల్సి వస్తుంది. ఖర్చుతో పాటు ఇంటీరియర్ డిజైన్‌ల ఇబ్బందులు ఎదురవుతాయని భావించిన నిర్వాహకులు తాత్కాలిక ప్రాతిపదికన సౌండ్‌ప్రూఫ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. కార్డ్‌బోర్డు, రెక్సిన్, స్పాంజ్‌లతో కూడిన సౌండ్ ప్రూఫ్ ఏర్పాట్లను చేస్తున్నారు. అయినప్పటికీ కొన్నిపబ్‌లలో అవికూడా ఏర్పాటు చేయకుండా నిర్వహిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు.

**భద్రతా ప్రమాణాలు పాటించాలి..**

బార్‌లు, పబ్‌లు, రెస్టారెంట్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతాపరమైన చర్యలు పాటించాలని ముఖ్యంగా ఫైర్‌సేఫ్టీ పద్దతులు పాటించాలని అగ్నిమాపక శాఖ అధికారులు అంటున్నారు. నిబంధనల ప్రకారం పబ్బులు నిర్వహిస్తున్న భవనానికి ఖచ్చితంగా ఫైర్ అనుమతులు ఉండాలి. వందలాదిమంది వచ్చే ప్రాంతం కావడంతో నిర్వాహకులు రెండు పెద్దపెద్ద సేఫ్టీ డోర్‌లను ఏర్పాటు చేసుకోవాలి. ఫైర్ ఎగ్జిట్ సిస్టమ్ ఉండాలి, ఫైర్ అలారమ్స్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదం జరిగిన వెంటనే తెరుచుకుని మంటలు అర్పే విధంగా స్పింకర్లను అమర్చుకోవాలి. అలాగే పెద్దపెద్ద ఈవెంట్లు జరిగేటప్పుడు నిర్వాహకులు ఎక్కువ మంది సహాయకులను నియమించుకుని వేడుకలు జరుగుతున్న ప్రాంతంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి.

**చర్యలకు ముందుకు రాని అధికారులు...**

పబ్‌ల అడ్డగోలు బాగోతంపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఏమాత్రం ముందుకు రావడంలేదు. కేవలం మీడియాలో వచ్చిన కథనాలతో పాటు ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్న సమయంలో మాత్రమే తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కేవలం నోటీసులు ఇవ్వడం ఆతర్వాత చూసిచూడనట్లుగా వ్యవహరించడం పరిపాటిగా మారింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 15రోజుల నుండి మొదలు ఆరు నెలల వరకు పబ్‌ల లైసెన్స్ రద్దుచేసే ఆబ్కారీ అధికారులకు ఉంటుంది. కానీ అందికారులు ముందుకుకావడం లేదు. దానికి కారణం పబ్‌లపై చర్యలు తీసుకునే సదరు అధికారులపై రాజకీయ నేతల ఒత్తిడి ఉండటమే కారణం అని తెలుస్తుంది.

## పురోహితులకు ఆర్థిక సాయం



పురోహితులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ముషీరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: పురోహితులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆర్థిక సాయం అందచేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో 11 మంది పురోహితులకు ఆయన ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన స్వంత నిధులతో ప్రతి నెలా 11 మంది పురోహితులకు ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పురోహితులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం చేశారు.

## గుర్రపు డెక్కల తొలగింపు

నాచారం, జనవరి 19 ప్రభాతవార్త: హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువులో పేరుకుపోయిన గుర్రెపు డెక్కెల తొలగింపు కార్యక్రమాన్ని శుక్రవారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ గుర్రపు డెక్కలు విపరీతంగా వచ్చిచేరడంతో నాచారంలో దోమలు మరోసారి విజృంభిస్తున్నాయన్నారు. ఈ సమస్యను ఎప్పటికప్పుడు ఎంటమాలజీ సిబ్బందితో తొలగించినప్పటికి తిరిగి వస్తున్నాయని వారు పేర్కొన్నారు. పైన ఉన్న చెరువుల నుంచి విపరీతంగా రావడంతో తరుచు సమస్య తలెత్తుతుందని అయినప్పటికి ఎంటమాలజీ సిబ్బందితో తొలగింపు ప్రక్రియను చేపడుతున్నామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్న గౌడ్, మక్బూల్, నరసింహ్మారావు, ఎంటమాలజీ సూపర్ వైజర్ నరసింహ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం



చార్మినార్, జనవరి 19 ప్రభాతవార్త : పాతబస్తీ కిల్వత్ మైదానం రహదారిలో పడి ఉన్న గుర్తు తెలియని ఓ వ్యక్తి (50) మృత దేహాన్ని హుస్సేనీఆలం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ నవీన్ కథనం ప్రకారం.. గుర్తు తెలియని యాభై సంవత్సరాల వ్యక్తి కిల్వత్ మైదానం వద్ద మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు గుర్తు తెలియని ఆ వ్యక్తి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. గుర్తు తెలియని వ్యక్తి ముస్లిం అయి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. ఇతనికి సంబంధించిన బంధువులు 8712661284 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలి. ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రామాలయ అంక్షితలు పంపిణీ



అఫ్జల్‌గంజ్, జనవరి 19ప్రభాతవార్త: అయోధ్య రామాలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రజాఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్తకు రాంలాల భక్తులు అంక్షితలు అందచేశారు. ఈనెల 22వ తేదిన జరిగే కార్యక్రమంలో శ్రీరాముని దేవుని పూజలు చేసిన అనంతరం తమ ఇంటి ముందు దీపాలను వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్‌లాల భక్తులు శైలేష్, సాయిశ్రావణ్, బాటియాఅరుణ్‌సింగ్, అశీష్‌వ్యాస్, శివకుమార్ పాల్గొన్నారు.

## బాలికల సాధికారత కోసం 21న వాక్

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: భారతదేశంలో బాలికలకు భవిష్యత్ బాటను రూపొందించాలనే లక్ష్యంగా వాక్ టు ఎంపవరీ "పేరుతో ఈనెల 21న నెక్లెస్‌రోడ్‌లో రన్‌ను నిర్వహిస్తున్నట్లు క్రై -చైల్డ్‌రైట్స్ సౌత్ రీజినల్ డైరెక్టర్ జాన్ రాబర్ట్స్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వాక్‌సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీస్, జిహెచ్ఎంసితోపాటు వివిధ సంస్థలతో కలిసి ఈరన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ముఖ్యఅతిధిగా ఉమెన్ సేఫ్టీవింగ్ ఏడిజిపి శిఖాగోయల్, ప్రొడ్యూసర్ కావ్యవర్మ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈవాక్ ప్రధాన ఉద్దేశ్యం బాలికలకు మద్దతు ప్రకటించడం, వారి భద్రత సంరక్షణ, విద్యా పరిస్థితులను మెరుగుపర్చాల్సిన అవశ్యకతపై అవగాహన పెంపొందించడం అని పేర్కొన్నారు.

## పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం: సీపీఐ

సికింద్రాబాద్, జనవరి 19 ప్రభాతవార్తః పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపైన సీపీఐ ఆధ్వర్యంలో మరిన్ని బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ తెలిపారు. సీపీఐ రూపొందించిన 2024 నూతన క్యాలెండర్‌ను సీతాఫల్‌మండి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలపైన సీపీఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు సాగించిందని, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరంగా ఉద్యమిస్తూ పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమర్‌ఖాన్, బాబు, సోమయ్య, యాదగిరి, లతీఫ్, గౌరి నాగరాజు, రాములు, లక్ష్మణ్, రషీద్, ఖదీర్, హనుమంతు, కాసీం, శ్రీహరి, శోకోలు, హుస్సేన్, వెంకటేష్, మహేష్, శంకరయ్య, రామస్వామి, అంజీ తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

చిక్కడపల్లి, జనవరి 19 ప్రభాతవార్త: ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. స్థానిక ఇన్‌స్పెక్టర్ మౌనిక తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రిసాల ప్రాంతానికి చెందిన డి.రాజు-డి.సరితల కుమారుడు డి.కళ్యాణ్(16) 9వ తరగతి వరకే చదివి మధ్యలోనే మానివేశాడు. గత కొన్ని నెలలుగా స్థానికంగా ఉన్న జువెల్లరీ షాప్‌లో పనిచేస్తు అక్కడ కూడా పనిమానేశాడు. 2013లో తల్లి సరిత అనారోగ్యంతో మృతి చెందగా, అనంతర జరిగిన కొన్ని పరిణామాలతో తండ్రి రాజు కుటుంబాన్ని వదిలివేసి వేసి దూరంగా ఉండడం ప్రారంభించాడు. దీంతో కల్యాణ్ రిసాలలో వికలాంగురాలైన తన అమ్మమ్మ శంకరమ్మ వద్ద ఉంటున్నారు. అటు తండ్రి, ఇటు తల్లి దూరమయ్యారనే బాధ లేక ఇతర వేరే కారణాలతో శుక్రవారం ఉదయం తన కుటుంబ సభ్యులు నిద్ర నుంచి లేచి చూసేసరికి కల్యాణ్ ఉరివేసుకుని ఆత్మహతయ చేసుకున్నట్లు గుర్తించారు. వెంటనే విషయాన్ని కుటుంబ సభ్యులు చిక్కడపల్లి పోలీసులకు సమాచారం అందించగా స్థానిక పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఇన్‌స్పెక్టర్ సీతయ్య పర్యవేక్షణలో పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హామీల అమలుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే తలసాని

సంజీవరెడ్డినగర్, జనవరి 19, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తానని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనువాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని మోడల్ కాలనీలో గల పూజిత అపార్టుమెంట్‌ను వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అపార్ట్మెంట్ ముందు ఉన్న జిహెచ్ఎంసి స్థలంలో పార్కును అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని పుట్‌పాత్‌ను అభివృద్ధికి చేయించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కోరారు. స్పందించిన మంత్రి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన అపార్ట్మెంట్ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తన దృష్టికి పలు సమస్యలను తీసుకురావడం జరిగిందని, వాటిని పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట కార్పోరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, పూజిత అపార్ట్మెంట్ అధ్యక్షులు వీరారెడ్డి, శశిధర్‌రెడ్డి, డిసి జగన్, యియి ఇందిర, జెఎస్‌టి సాయి, బుచ్చిబాబు, డియి మోహన్, వాటర్ వర్క్స్ జిఎమ్ హరిశంకర్, హార్టికల్చల్ డిడి శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అబ్దుల్‌ఫహీం, శానిటేషన్ అధికారి రవి, వెటర్నరీ అధికారి ప్రతాప్, కొలను బాల్ రెడ్డి, నాయకులు శేఖర్, సరాఫ్ సంతోష్, సురేష్ గౌడ్, పుష్పలత, జీమర్, సమి ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: దేవర వంశీ



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న దేవర

మెహిదీపట్నం, జనవరి 19, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని బిజెపి కార్వాన్ నియోజకవర్గ నాయకులు దేవర వంశీ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. శుక్రవారం గుడిమల్కాపూర్ డివిజన్ అన్నపూర్ణ దేవాలయం నుంచి ఉప్పరబస్తీ వరకు నిత్యం నెలకొంటున్న డ్రైనేజీ సమస్యను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ..జ్యోతిరావుపూలే విగ్రహం నుంచి అన్నపూర్ణ దేవాలయం వరకు నిత్యం పారుతున్న నీటితో స్థానికులతో పాటు పాదచారులు, మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులకు వివరించారు. ఆయన వెంట అధికారులు మహేందర్ నాయక్, శ్రీనివాస్, స్థానికులు ఉన్నారు.

## మంగళ్‌హాట్ పోలీసు స్టేషన్ పరిధిలో అగ్నిప్రమాదం

బేగంబజార్, జనవరి19ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి ఓ హోంగార్డు, ఎలక్ట్రికల్ ఉద్యోగి తీవ్ర గాయపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన అర్ధరాత్రి మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. దారుసలాం ఎదురుగా ఉన్న పురాతన ఔట్‌పోస్ట్ భవనంతోపాటు ప్రక్కనే విద్యుత్ ఎఇ కార్యాలయం ఉంది. అక్కడనే సిలిండర్‌పేలింది. దీంతో మంటలు రావడంతో గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. హోంగార్డురాజు, ఎలక్ట్రికల్ ఉద్యోగికి తీవ్రగాయాలకు గుర య్యారు. మంటలార్పుతున్న హోంగార్డు రాజుకు, ఎలక్ట్రికల్ ఉద్యోగి గాయాలయ్యాయి. దీంతో గాయపడిన నాంపల్లి కేర్ ఆసుపత్రికి తరలించారు. పాతభవనం కావడంతో అక్కడే వ్యాపారం చేస్తున్న పంక్చర్‌వ్యక్తిలేదా. పానీపూరి అమ్ముకునే వ్యక్తేనా సిలిండర్ పెట్టి ఉండవచ్చునని అనుమానాన్ని పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. పాత పోలీస్‌ఔట్ పోస్ట్‌లో పాతకేసులకు సంబంధించిన ద్విచక్రవాహనాలు కూడా ఉన్నాయి. ఈ కేసును మంగళ్‌హాట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బండ్లగూడ జాగీర్ ప్రాంతానికి చెందిన ఉడావత్ రాహుల్ (22) ఆటో డ్రైవర్. దాదాపు ఏడు నెలలు క్రితం రాహుల్ ఆటోను ఖరీదు చేసి నడుపుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆటో డ్రైవర్ రాహుల్ గురువారం రాత్రి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్మకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రాహుల్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం శుక్రవారం పోలీసులు రాహుల్ మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### యువ విద్యార్థి నేత ఫణిభార్గవ్ జయంతి పురస్కారాలు

చిక్కడపల్లి, జనవరి 19 ప్రభాతవార్త: యువ విద్యార్థి నాయకుడు, తెలంగాణ అభిమాని ఫణిభార్గవ్ జయంతి సభ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో కళానిలయం సంస్థ నిర్వాహణలో 27న జరుగనుంది.

## 1వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

కంటోన్మెంట్, జనవరి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 1వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం 1వ వార్డు సంచార పురి కాలనీలో ఆయన పర్యటించి ప్రజా సమస్య లు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, పార్కుల సమస్యలను సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేసేస్తామన్నారు.

## మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి సీట్‌ను బిజెపి కైవసం : శ్రీగణేష్



బిజెపి సన్నాహక సమావేశానికి తరలివెళ్లిన కంటోన్మెంట్ నేతలు శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 19 ప్రభాతవార్త: వచ్చేలోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ సీట్ బిజెపి కైవసం చేసుకుంటుందని కంటోన్మెంట్ బిజెపి ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం ఏఎస్‌రావ్ నగర్, ఓమి బాబాఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి సన్నాహక సమావేశానికి కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు శంకర్, కిరణ్, కనకరాజు, విజయ్ యాదవ్, మదారపు అశోక్, వీరవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండోవ సారి ఎనికైన గౌతంరావు బిజెపి నాయకుల సత్కారం



హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త:బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా డా.ఎన్.గౌతంరావు రెండోవసారి ఎన్నిక కావడం పట్ల ఆనేక మంది నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బర్కత్‌పురలోని పార్టీ కార్యాలయంలో ఆయనకు భారీగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి మోర్చ అధ్యక్షుడిగా నియమితులైన జి.ఆనంద్‌గౌడ్, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, కార్పోరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ పాల్గొని ఆయన్ని ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజే శారు. ఈ సందర్భంగా కార్యకర్తలు స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుకృష్ణకుమార్, సుభాష్‌పటేల్, క్షీరసాగర్, మల్లికార్జున్, బీమ్‌రాజ్, సంతోష్, రవి, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పోస్ట్‌కార్డ్ క్యాంపెయిన్



పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభిస్తున్న వెంకట్‌రెడ్డి, సురేష్‌గుప్త, సాయిలక్ష్మీ

హైదరాబాద్, జనవరి 19, ప్రభావార్త: గతకొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న ప్రభుత్వ విద్యమీద దృష్టికేంద్రీకరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు విద్యార్థుల చేత పోస్టుకార్డు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఎం.వి ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్.వెంకట్‌రెడ్డి, దయల్ యువర్ విలేజ్ సురేష్ గుప్త తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో కలిసి పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 30వేల ప్రభుత్వ పాఠశాలలు, 982 గురుకుల విద్యాలయాలు, 475 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు ఉన్నాయన్నారు. దాదాపు అన్నిపాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా టీచర్లు లేక హైస్కూళ్లలో సబ్జెక్ట్ టీచర్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇలాంటి పరిస్థితికి విద్యపై గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి ప్రధాన కారణమని ఈసంక్షోభంనుంచి బయటపడే ఉపాయం అలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి ఈసమస్యలను ఎమర్జెన్సీగా భావించిన తగిన నిధులు కేటాయించి సమస్యలన్నింటినీ విడతల వారీగా పరిష్కరించాలని కోరారు. తాము నిర్వహించే ఈపోస్టు కార్డు ఉద్యమంలో33 జిల్లాల నుంచి సుమారు 20వేలమంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో చైల్డ్ రైట్ ఫౌండేషన్ లక్ష్మీనారాయణ, మదర్స్ ఫౌండేషన్ సాయి లక్ష్మీ, సువర్ణ పాల్గొన్నారు.

## 21 నుండి కోటి ప్రత్యంగిరా మహాయాగం

**నిర్వాహకులు మునిపల్లె శ్రీనివాస్, మాచవోలు రమేష్ శర్మ, శశిభూషణ్, వల్లూరి శివకోటేశ్వర రాజు**



మహాయాగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

ముషీరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: ఈనెల 21 నుండి 28 వరకు లోయర్ ట్యాంక్ బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో కోటి ప్రత్యాంగిరా మహా యాగం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మునిపల్లె శ్రీనివాస్, మాచవోలు రమేష్‌శర్మ, శశిభూషణ్, వల్లూరి శివకోటేశ్వరరాజు తెలిపారు. శుక్రవారం వారు మహాయాగ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుర్తాలం శంకరాచార్యులు పరమహంస పరివ్రాజకాచార్యులు నేటి తరం నడిచే దైవం జగద్గురు శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి 88వ అవతరణోత్సవం సందర్భంగా సిద్దేశ్వర పీఠం ఆధ్వర్యంలో ఈ మహాయాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా 108 హోమకుండాలతో, 25వేల కిలోల ఎండుమిరపకాయలతో ఈనెల 21 నుండి 28 వరకు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6.30 నిమిషాల వరకు ఈ యాగం ఉంటుందని, అనంతరం వివిధ దేవతా మూర్తుల కళ్యాణ మహోత్సవాలు, శ్రీ సిద్దేశ్వరానంద భారతి అనుగ్రహ భాషితాలు ఉంటాయని వివరించారు.

## కంపెనీ సెక్రెటరీ ఆఫ్ ఇండియా కొత్త కార్యవర్గం

నాంపల్లి, జనవరి 19 ప్రభాతవార్త : భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ 2024 సంవత్సరానికి కొత్త కార్యవర్గ ఎంపిక జరిగిందని పత్రికా ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఐసిఎస్ఐ-హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ప్రత్యేక సమావేశంలో కొత్త కార్యవర్గం ఎన్నుకోబడిందని, ఛైర్మన్‌గా లక్ష్మీనారాయణగుప్త గమని; వైస్ ఛైర్‌పర్సన్‌గా మంజీత్ బుదా; సెక్రటరీగా శిల్పా బంగ్; కోశాధికారిగా పవన్ కంకణీలు; మేనేజింగ్ కమిటీ సభ్యులుగా తంగిరాల లలితదేవి, అక్షిత సురానా, కె.కార్తికేలు; ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆర్.వెంకటరమణ, టి.మహదేవ్‌లు ఎంపికయ్యారని, ఈ కార్యవర్గం 19 జనవరి 2024 నుండి 18 జనవరి 2025 వరకు ఐసిఎస్ఐ చాప్టర్ మేనేజ్‌మెంట్ గైడ్‌లైన్స్ 2019, క్లాజ్ నంబరు 26.1(ఎ) ప్రకారం వరకు కొనసాగుతుందని ఆ ప్రకటనలో వివరించారు.

## నేడు అశోక్‌నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యునిటీ హాల్ ప్రారంభం

చిక్కడపల్లి, జనవరి 19 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో రూ.65లక్షలతో నిర్మించిన అశోక్‌నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యునిటీ హాల్ నూతన భవన సముదాయాన్ని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి శనివారం ప్రారంభిస్తారని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ వివరించారు. కేంద్ర మంత్రి ప్రత్యేక నిధులతో చేపట్టిన ఈ భవనాన్ని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి ప్రారంభిస్తారు. ఈ భవనం అందుబాటులోకి వస్తే స్థానికంగా ఎంతో మందికి మేలు జరుగుతుందని, ఇంతపెద్దఎత్తున్న నిధులను సమకూర్చి భవనాన్ని నిర్మించడానికి కృషి చేసిన కేంద్ర మంత్రికి కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పాదయాత్రలతో సమస్యల పరిష్కారం



రాజీవ్‌గాంధీనగర్‌లో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేస్తున్న కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, జనవరి 19, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు పాదయాత్రలు చేస్తూ సమస్యలు అడిగి తెలునుకోవడం జరుగుతుందని రహ్మత్ నగర్ కార్పోరేటర్ సిఎన్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్, ఆరోగ్యనగర్, ఇందిరానగర్ ఫేస్ 2, హెచ్ఎఫ్‌నగర్ బస్తీలలో రోడ్లు, డ్రైనేజి, మంచినీటి సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహించారు. తొందరలోనే సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్ళి పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మాజీ అధ్యక్షులు ఎక్బాల్, మన్సూర్, సయ్యద్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో స్వచ్ఛ మందిర్ అభియాన్



ఏకలవ్యుని విగ్రహం వద్ద పూల మాల వేసిన బీజేపీ నాయకులు

బేగంపేట జనవరి 19, ప్రభాతవార్త : ప్రధాని నరేంద్ర ఎ ా ా దీ ఇచ్చిన పిలుపు లో భాగంగా బీజేపీ నాయకులు నెమలి ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ మందిర్ అభియాన్ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మురళీధరరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ తాతాచారి కాలనీ లోని శ్రీనల్లపోచమ్మ ఎల్లమ్మ, శ్రీసాయిబాబా మందిరం, శివాలయం లలో స్వచ్ఛ మందిర్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయాలను పరిసరాలతో పాటు ఆలయాలను శుభ్రపరిచారు. అనంతరం కాలనీ పార్కు వద్ద ఉన్న ఏకలవ్యుని విగ్రహానికి పూల మాలలు వేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నెమలి ఆనంద్ (నందూ), లింగంపల్లి నర్సింగరావు, మైసూర్ మధుసూధన్, తారకంపేట్ శ్రావణ్‌కుమార్, ఆకుల మహేష్, మెంగని సతీష్, కెంబాసారం అశోక్, బణపురం వేణు, కెంబాసారం గణేష్, జనార్ధన్, మురళి, ప్రేమ్, శ్రీకాంత్, కెంబాసారం మధు, సిద్దూగౌడ్, వినోద్ యాదవ్, నాగరాజు, సిద్దూ, విశాల్, నాగేందర్, టిల్లూ, నిఖిల్, సాయిగౌడ్ పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యలపై టిఎన్‌జిఓ అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీకి వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

# వందలాది పశువులతో కిటకిటలాడిన పశుసంక్రాంతి



నార్సింగి పశుసంక్రాంతి జాతరలో మేలు జాతి గేదెను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నార్సింగి, జనవరి 19, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లాలోని నార్సింగిలో శుక్రవారం జరిగిన పశుసంక్రాంతి వేడుకలు వైభవంగా జరిగాయి. వందలాది మేలురకపు జాతి గేదెలు, ఆవులు, మేకలను రైతులు, వ్యాపారులు అందంగా ముస్తాబు చేసి భాజాబజంత్రీల మధ్య ఊరేగించారు. డప్పు దర్వుకు అనుగుణంగా నృత్యాలు చేశారు. ఈ పశువుల ఊరేగింపును ప్రజలు ఆసక్తిగా తిలకించారు. నిజాంల కాలం నుంచి నార్సింగిలో ప్రతీ ఏటా సంక్రాంతి వేడుకలను వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇలా పశువుల జాతరలు దేశంలో షోలాపూర్‌లో, నార్సింగి రెండు ప్రాంతాలలోనే జరుగుతున్నాయి. హర్యానా, ఒరిస్సా, మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల నుండి వందలాది పశువులు వచ్చాయి. ముర్రే, ధూళియా జాతి గేదెలు, ఆవులను ఎక్కువగా పాలిచ్చే వాటిని రైతులు కొన్నారు. ఎనమిది ధూళియా జాతి గేదెను గండిపేట మండలం వట్టినాగులపల్లికి చెందిన ప్రమోద్ ఒక్కోదానికి రూ.2.51లక్షలు పెట్టి కొన్నారు. శుక్రవారం జరిగిన వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా వచ్చి స్థానికులలో, రైతులలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్, వైస్ చైర్మన్ ప్రవీణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్‌లు ఉషారాణి పత్తి శ్రీకాంత్, నాయకులు పొన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ గురువు మేడిపల్లి రవీందర్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## మీ ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేనయ్యాను

**రాజకీయ గురువును కలిసిన ఎమ్మెల్యే శంకర్**

**నందిగామ, జనవరి 19, ప్రభాతవార్త** చిన్నతనంలోనే రాజకీయ భిక్షప్రసాధించిన ప్రజలకు సేవచేసే భాగ్యం కల్పించిన మీ కుటుంబ సభ్యుల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యే నయ్యానని షాద్‌నగర్ వీర్లపల్లి శంకర్ భావోద్వేకంతో మాట్లాడారు. శుక్రవారం నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామానికి చెందిన గాంధేయవాది దివంగత మాజీ ఎమ్మెల్యే మీడిపల్లి రాందేవ్ రెడ్డి కుమారుడు రవీందర్ రెడ్డి కల్పన దంపతులను కలిసి వారి ఆశీస్సులను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గాంధేయవాదిగా కాంగ్రెస్ మహా నేతగా షాద్‌నగర్ సమితి అధ్యక్షుడిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన పెద్దాయన రాందేవ్ రెడ్డి షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలకు ఎనలేని సేవలు అందించిన గొప్ప మహనీయుడనీ కొనియాడారు. తనకు రాజకీయ ఓనమాలు నేర్పించి చిరుప్రాయంలోనే వీర్లపల్లిగ్రామానికి సర్పంచిని చేసి రాజకీయ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిఎమ్మెల్యే స్థాయి వరకు ఎదిగేందుకు ప్రదాన కారణమైననా గురువులు దివంగత మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రామ్‌దేవ్ రెడ్డి ఆయన కుమారుడు మేడిపల్లి రవీందర్‌రెడ్డి కటుంబ సభ్యులకు ఆజన్మాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతర ఎమ్మెల్యేను అభినందిస్తూ రవీందర్‌రెడ్డి కల్పన దంపతులు శాలువా వేసి సన్మానించారు. ఈ వేడుకల్లో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ఎంపిటిసి కుమారస్వామిగౌడ్, మాజీ ఎంపిటిసి చంద్రశేకర్ గౌడ్, ఉపసర్పంచులు సీతారం, ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నవాజ్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, మల్లేష్ ఎస్ వెంకట్‌రెడ్డి, మహబూబ్, భగవాన్ దాస్ ప్రభు , అన్వర్‌పాషా యాదయ్యాగౌడ్, మాణిక్యం శేకర్‌రెడ్డి ప్రతాప్, కృష్ణయ్య, సరేష్, రవి, లింగం, నర్సింలు, రాజు తదితరులు ఉన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటా

**చెట్టన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే**



కుమ్మరికుంటలో మృతి చెందిన రైతు చెట్టన్నకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

**నందిగామ, జనవరి 19, ప్రభాతవార్త** నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరి కుంటకు చెందిన కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు రైతు కుమ్మరి చెట్టన్న (75) గురువారం రాత్రి మృతి చెందారు. సమాచారం తెలిసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దివంగత మాజీ ఎమ్మెల్యే తనయుడు మేడిపల్లి రవీందర్‌రెడ్డిలతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెట్టన్న మృతదేహంపై పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం చెట్టన్న కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని రైతు కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో నందిగామ ఎంపిటిసి దేపల్లే కుమార్‌గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ఉప సర్పంచ్ సీతారాం, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, నవాజ్‌రెడ్డి, మహబూబ్, అన్వర్ పాషా ఎస్.వెంకట్‌రెడ్డి చిన్నతర గారి మల్లేష్, ప్రభు, ప్రభాకర్, యాదయ్యగౌడ్, మాణిక్యం, రాజు సరేష్, ప్రతాప్ ఉన్నారు.


## ఈ నెల 22న అన్ని దేవాలయాల్లో పూజ అర్చన కార్యక్రమం

**హిందూ ఉత్సవ కమిటీ పెద్దలు పతాంగె పాండు**

**కోట్‌పల్లి,జనవరి 19, ప్రభాతవార్త;** ప్రపంచ వ్యాప్తంగా ప్రతి హిందువులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్న అపూర్వమైన ఘట్టం శ్రీరామ జన్మభూమి అయోధ్యలో శ్రీ రాముల వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగబోతుందని ఇట్టి కార్యక్రమం ప్రతి హిందువులు భాగస్వాములు కావాలన్న సదుద్దేశంతో కోట్‌పల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు హనుమాన్ మందిరం వద్ద ఉత్సహాలు జరుపుకోవడానికి అన్ని దేవాలయాల్లో పూజ అర్చన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ పెద్దలు పతాంగె పాండు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం9,గంటల నుంచి 30, నిమిషాలకు అల్పాహారం, హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేయబోయే ఎల్ఈడి స్క్రిన్ వద్ద అయోధ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలచే సాంస్కృత్తిక కార్యక్రమాలు భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు గంటలకు ప్రతిష్టాపన కార్యక్రమం పూర్తయిన తరువాత వేద పండితులచే ఆశీర్వచనం తదుపరి మహా అన్న ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ, తరువాత పురవీధుల గుండా శ్రీరాములవారి శోభయాత్ర సాయంత్రం 6, గంటలకు శోభ యాత్ర ముగిసిన తరువాత అన్ని దేవాలయాల్లో దీప ఉత్సవాలు తరువాత బాణాసంచాతో దీపావళి తలపించేలా సంబరాలు నిర్వహించాలని అయన పేర్కొన్నారు,

## ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**శంకర్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పిఆర్‌టియు టిఎస్ శంకర్‌పల్లి మండల శాఖ అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, డిఏ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శంకర్‌పల్లి మండల శాఖ పిఆర్‌టియు టిఎస్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శంకర్ పల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షుడు కె.బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శి సి.రాములు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి.రాములు, కార్యవర్గ సభ్యులు సి.ఆనందం, ఆరిఫ్ పాషా, అంజిరెడ్డి,కె.శ్రీరాములు, కె.మల్లేశం, రవికాంత్‌రెడ్డి, అస్రఫ్‌ఖాన్, బలరాం, మాణిక్యం, శ్రీధర్‌రెడ్డి, జయరాములు, కె.రవీందర్‌రెడ్డి, హరికృష్ణ, కె.యాదయ్య, రిటైర్డు ఉపాధ్యాయులు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# కాస్త విధానం మార్చుకోండి

**సమావేశాలకు క్రింది స్థాయి సిబ్బందిని పంపడం సరికాదు**

**యేండ్లు గడుసున్నా మీ వైఖరిలో మార్పు రాదా**

**ఆర్అండ్‌బి అధికారులపై ఎంపీపీ ఫైర్**



సమావేశంలో మాట్లాడతున్న ఎంపీపీ ప్రభాకర్

**బంట్వారం,జనవరి 19 (ప్రభాతవార్త) :** మండలంలో ఆర్అండ్‌బి రోడ్లన్నీ అధ్వన్నంగా మారి, రాకపోకలకు ఇబ్బందులవుతున్న సంబందిత అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారు.... కనీసం మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ సాధారణ సమావేశాలకు హాజరు కాకపోవడం ఇదేం పద్ధతి అంటూ ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన ఎంపీపీ అధికారుల తీరు మార్చుకోవాలని పనులు చేయకున్న కనీసం సమావేశాలకు హాజరుకారా అంటు ఆర్అండ్‌బి వర్క్ ఇన్స్పెక్టర్ ఎల్లయ్య పై ఫైర్ అయ్యారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సాదరన సమావేశంలో ఆర్అండ్‌బి అధికారులు హాజరు కాకుండా, తమ కిందిస్థాయి సిబ్బంది వర్క్ ఇన్స్పెక్టర్‌ను సమావేశానికి పంపారు. దీనిపై స్పందించిన సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. గత ఐదేళ్లనుండి ఆర్అండ్‌బి అధికారులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని, కనీసం మండలంలో నెలకొన్న రోడ్ల సమస్యలను చెప్పుకుందాం అన్న వినేందుకు అధికారులు లేరని తీవ్రంగా మండిపడ్డారు. ప్రతి సమావేశానికి వివిధ శాఖ అధికారులంత ఇదేవిధంగా వ్యవహరిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని, ఇలాగైతె అభివృద్ధిపై ఎవరితో చర్చించాలని వారు మండిపడ్డారు. ఇదేకాక మిగతా అధికారులంతా ఇలా చేయడం వల్ల మండలంలో ఒక సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో బంజరు భూముల అభివృద్ధికి తగిన చొరవ తీసుకోవాలని సభ్యులు కోరగా, ఏపీ ఓ సుధాకర్ ఇప్పటికే పలుచోట్ల వివిధ పథకాల అమలు చేస్తున్నామని అదేవిధంగా మరిన్ని చోట్ల వివిధ రకాల పండ్ల మొక్కల పెంపకానికి సంబంధించిన దరఖాస్తు స్వీకరిస్తామని చెప్పారు. ఇదే సందర్భంగా రొంపల్లి గ్రామం మంగ్రాంస్‌పల్లి లో కొత్త రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని సభ్యులు శ్రీకాంత్ రెడ్డి కోరారు ఇందుకు తాహాసిల్దార్ ప్రవీణ్ కుమార్ సమాధానం ఇస్తూ నిబంధనల మేరకు అవకాశం ఉంటే చౌకధరల దుకాణం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు అదేవిధంగా గ్రామంలో బీసీ స్మశాన వాటిక స్థలం గ్రామంలో కబ్జాకు గురైందని సభ దృష్టికి తెచ్చారు. దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంతోష, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, తహాసిల్దార్ కే ప్రవీణ్ కుమార్ మిషన్ భగీరథ డి ఈ రమేష్, ఇంచార్జ్ ఎంపీడీవో సుశీల్ కుమార్ షిండే, ఎంపిటిసిలు ప్రశాంతి, శ్రీకాంత్ రెడ్డి, సంధ్య, కో ఆప్షన్ నెంబర్ తౌఫిక్ అధికారులు ఏంవో సంధ్య, ఎంఈఓ చంద్రప్ప, ఏఈలు శ్రవణ్, వేణుమాధవ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ధణలక్ష్మి, వైద్యాధికారి మానస, సర్పంచులు నర్సింలు గోవిందర్‌రెడ్డి, బలవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్అండ్‌బి వర్క్ ఇన్స్పెక్టర్ ఎల్లయ్య మాట్లాడుతుండగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ఎంపీటీసీ శ్రీకాంత్‌రెడ్డి

## టిఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**యాచారం జనవరి19,ప్రభాతవార్త :** టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గున్గల్ మోడల్ స్కూల్లో టిఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్,స్టిక్కర్,డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సలవాల నరసింహ మాట్లాడుదూ...వెంటన నూతన ప్రభుత్వ ఉపాధ్యాయులు,ఉద్యోగులకు సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు ఇవ్వాలని ఉపాధ్యాయులకు బదిలీలు,ప్రమోషన్లు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దర్మన్న గూడెం సర్పంచ్ ,ఎంఎన్ఓ పాండురంగారెడ్డి, ప్రిన్సిపల్ యూటిఎఫ్ జిల్లా కోశాధికారి జగన్నాథ్,జిల్లా కౌన్సిలర్ మోతిలాల్, మల్లేష్, మోహన్‌అనురాధ, మండల అధ్యక్ష కార్యదర్శులు సాల్వాలా నరసింహ, అంజయ్య,ఉపాధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## మొగులవంపు తక్కలపల్లిలో విద్యుత్ అంతరాయం

**యాచారం జనవరి19,ప్రభాతవార్త :** మరమ్మత్తుల కారణంగా యాచారం మండల పరిధిలోని మొగులవంపు ,తక్కలపల్లి,నక్కగుడ్డ తండాలో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఏఈ సందీప్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఉదయం 10 గంటల నుంచి ఒకటి గంటల వరకు యాచారంలో రెండు గంటల నుంచి 5 :30 వరకు నక్కగుడ్డ తండాలో రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు అంతరాయం ఉంటుందని రైతులు ,ఇండస్ట్రియల్ వారు సహకరించాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష : ఎస్ఐ

**పెద్దేముల్, జనవరి 19, ప్రభాతవార్త:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలుశిక్ష పడినట్లు ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. నూతన సంవత్సరములో ఇప్పటి వరకు 15 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి శుక్రవారం తాండూరు కోర్టు మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా అందులో బషీరాబాద్ మండలం కాసింపూర్ గ్రామానికి చెందిన మంగలి శంకర్‌కు ఎక్కువగా అల్కాహల్ పర్సంటేజ్ ఉన్నందున, అతడికి రూ.వేయి రూపాయిలతో పాటు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని సూచించారు.

## పిఆర్‌టియు కాలెండర్ ఆవిష్కరణ



**పెద్దేముల్, జనవరి 19, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం ఇందూరు జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో పిఆర్‌టియు టిఎస్ కాలెండర్‌ను శుక్రవారం మండల నోడల్ అధికారి నర్సింగ్‌రావు సమక్షంలో ఆవిష్కరించడం జరిగిందని మండల పిఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల ప్రధానకార్యదర్శి నవీన్ కుమార్, రాష్ట్ర భాధ్యులు, మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటింది : ఆర్ఐ రాజురెడ్డి

**పెద్దేముల్, జనవరి 19, ప్రభాతవార్త:** ఓటు హక్కు అనేది వజ్రాయుదం లాంటిదని, అందుకు ఓటు హక్కును ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ఆర్ఐ రాజురెడ్డి అన్నారు. మండల తహసిల్దార్ కిషన్ ఆదేశాల మేరకు పెద్దేముల్ మండలంలోని అన్ని గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాలలోపోలింగ్ కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య సమాజంలో ఓటు హక్కు అనేది ప్రాథమిక హక్కు అని, ఇది మన ప్రజాస్వామ్యానికి మూలస్థంబం అని అన్నారు.

## స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి



మహిళలకు ఉచిత కుట్టుమిషన్, పుస్తకాలు అందచేస్తున్న దృశ్యం

**చేవెళ్ల, జనవరి 19 ప్రభాతవార్త :** మహిళల ఆర్థికాభివృద్ధి, ఉపాధికి ఉచిత కుట్టు శిక్షణ తరగతు లు దోహదపడుతాయని ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజర్ టి. రాజ్‌కుమార్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారీ సౌజన్యంతో అర్హులైన 10 మంది మహిళలకు భోజన వసతి కల్పించి 9 రోజుల పాటు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ పుస్తకాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలను స్వయం ఉపాధి రంగం లో ప్రోత్సహించేందుకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. స్త్రీలకు ఆర్థిక స్వాలంబన ఇస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.ఆ దిశలో మహిళలు పయనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేపి ఫౌండేషన్ సిబ్బంది శశికుమార్,టైలరింగ్ టీచర్ సఎషా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తపస్, యూటిఎఫ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**బొంరాస్‌పేట్,జనవరి19,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో మండల విద్యాధికారి రాంరెడ్డి తపస్,యూటీఎఫ్ 2024 నూ తన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఉపాధ్యాయుల సమస్యలపై త్వర గా పరిష్కరింప చేయడంలో సంఘాలు ఎంతగానో కృషి చేస్తాయన్నారు.కాంప్లెక్స్ ఎచ్ఎంలు హరిలాల్, పాపిరెడ్డి, శ్రీ హరిరెడ్డి, వెంకటేష్,బాకారం చంద్రశేఖ ర్, గౌరారం గోపాల్, శ్రీప్రియ, అనిత,సేవ్యానాయక్, కరుణ కర్, వినయ్, వెంకట్, మల్లేష్,రాజశేఖర్, లక్ష్మి,అలీవేలు,నాగజ్యోతి, నగేందర్‌గౌడ్,అలీమొద్దీన్, వెంకటయ్య పాల్గొన్నారు.





అక్షింతలతో సర్పంచ్ రవీందర్‌రెడ్డి,భక్తులు

## గ్రామాలకు చేరుకున్న అయోధ్య రాములోరి అక్షింతలు

**మాడ్గుల,జనవరి19,ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామాకి అయోధ్య రామమందిరం నుండి ప్రతి గ్రామానికి అక్షింతలు అందించాలని భావించిన ట్రస్టు సభ్యులు శుక్రవారం మండలంలోని కలకొండకు చేరుకున్నాయి.ఈ కార్యక్రమాని సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, గ్రామనాయకులు వేద పండితులు మంత్రోచ్చరణంలో అక్షింలను గ్రామానికి తీసుకొచారు.రామభక్తులు భజనతో ఆలయానికి చేరుకున్నారు.అనంతరం గ్రామ ప్రజలకు అందజేశారు. ఉపసర్పంచ్ లాలమ్మ, మాజీ సర్పంచ్,జైపాల్‌నాయక్,కాంగ్రెస్ నాయకులు ఓంప్రకాశ్‌రెడ్డి,బిజెవైయం నాయకులు ఎగిరిశెట్టి శ్రీకాంత్ ప్రజాపతి,బచ్చమోని మల్లేష్, బాల్‌రాజ్,శ్రీశైలం, సతీష్,తిర్పతయ్య,శ్రీను,నగేష్,సైదులు,సురేష్,రాజు,సాయికుమార్,మహేష్,పులి కృష్ణలు గ్రామంలోని ప్రతి గడప గడపకు అందజేశారు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయాన్ని శుద్ధి చేసిన బీజేపీ నాయకులు



**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 19, ప్రభాతవార్త:** అయోధ్యలో భవ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి పిలుపు మేరకు స్వచ్ తీర్థ కార్యక్రమంలో భాగంగా కాచవాని సింగారంలో బీజేపీ నాయకులు శుక్రవారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శుద్ధి చేశారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు బస్వరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆలయాన్ని చీపుర్లతో ఊడ్చారు. అనంతరం నీటితో కడిగి శుభ్రం చేసినట్లు తెలిపారు. అయోధ్యలోని రాముడి ఆలయంలో రాముడి విగ్రహ ప్రతిష్టపూజలు జరుగుతున్న దృష్ట్యా హనుమాన్ ఆలయాన్ని శుద్ధి చేసినట్లు తెలిపారు. బీజేపీ నాయకులు అశోక్ ముదిరాజ్, శివరాజ్ గౌడ్, శంకర్, దినేశ్ పాల్గొన్నారు.

## బొంరాస్‌పేట్‌లో పెండింగ్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న అధికారులు.

**బొంరాస్‌పేట్,జనవరి19,ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నియో జకవర్గం అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన కాడలో భాగంగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న పనులతోపాటు అవ సరమైన అభివృద్ధి పనులకు సంబంధించి గ్రామసర్పంచ్ జయమ్మ అధ్యక్షతన అధికారులు, గ్రామపెద్దలతో చర్చించి గ్రామంలో పర్యటిం చి పలు ప్రాంతాలను వారు పరిశీలించారు.గ్రామంలో అవసరమైన సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ హైమ్యాక్స్ లైట్స్, కమ్యూనిటీ భవనాలు, ట్రాన్స్‌ఫర్మర్స్ మొదలైన పనులకు సంబంధించి అంచనాలను తయారు చేసి పంపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్ డిఈ నాగేశ్వరచారి,ఎఈ రవికిరణ్,కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు నర్సిములు గౌడ్, రాంచంద్రరెడ్డి, వీరేశలింగం, కిష్టప్ప, ఉమాపతి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**చౌడపూర్ జనవరి19,ప్రభాతవార్త :** కొత్తపల్లి తండా, పుర్షంపల్లి గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్య క్రమంలో భాగంగా నవాబు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్ చంద్ర ఆదేశానూసారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమా లను నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరవేసే విధంగా అవగాహన కల్పించి, పథకాలను సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఆయు ష్మాన్ భారత్,పిఎం జన ఆరోగ్య యోజన పథకాలు ప్రజల ఆరోగ్యానికి సంబంధించినవైనందున అభాకార్డ్స్ జనరేట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్డ్స్ కొరకు గ్రామంలోని ఎఎన్ఎం,ఆశావర్కర్‌లను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటయ్య ,ఉమ్లా,నాయకులు బ్రహ్మనందరెడ్డి,రాములు,పంచాయతీ సెక్రటరీలు గురునాథ్ రెడ్డి,నవీన్ కుమార్,స్థానిక ఎఎన్ఎమ్స్ పుష్పలత,ఇందిర, ఆశ్విని నాయక్,ఆశాకార్యకర్తలు రాజేశ్వరి,నర్సింగమ్మ,పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఏఈ

**చేవెళ్ల,జనవరి 19 ప్రభాతవార్త :** ఆలూర్ 33కేవి ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్‌ను నిలిపివేయడం జరుగుతుందని ఏఈ జానీమోయినోద్దిన్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ...నేడు విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందన్నారు.ఆలూర్ 33 కేవి సబ్‌స్టేషన్ పరిధిలోని దేవునిఎర్రవల్లి,ఊరేళ్ల,గొల్లపల్లి,కొత్తపల్లి, బస్తేపూర్, ఖానాపూర్, నాంచేరి, ఆలూర్, కౌకుంట్ల,అంతారం, దుద్దాగు, దేవ రంపల్లి గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు.విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహ కరించాలని కోరారు.

## నేడు పాఠశాల యాజమాన్య కమిటీ ఎస్ఎంసి ఎన్నికల నోటిఫికేషన్

**మండల విద్యాధికారి చంద్రప్ప**

**కోట్‌పల్లి,జనవరి 19, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండలంలోని అన్ని పాఠశాల యాజమాన్య కమిటీ ఎస్ఎంసి ఎన్నికల నోటిఫికేషన్ 20న, శనివారం నాడు ప్రతి పాఠశాలలో నోటీసు ఇవ్వడం జరుగుతుందని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. శుక్రవారం నాడు అయన మాట్లాడారు. 20 తేది నాడు అదే రోజు పాఠశాలలో ఉన్నటువంటి తల్లిదండ్రుల జాబితా కూడా నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 22న మరియు 23న నాడు తల్లిదండ్రుల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి ఏమైనా ఉంటే పరిష్కరించడం జరుగుతుందన్నారు. 24,న బుధవారం నాడు ఎస్ఎంసి సభ్యుల ఎన్నికల కొరకు తల్లిదండ్రుల తుది జాబితా ఖరారు చేసి అట్టి జాబితాను పాఠశాల నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 29, నాడు ఎస్ఎంసి సభ్యుల ఎన్నిక ఉదయం 7,గంటల నుండి మధ్యాహ్నం 1, గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.తరువాత అదే రోజు మధ్యాహ్నం 1;30,కి ఎస్ఎంసి చైర్మన్, మరియు వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని ఎన్నికైన ఎస్ఎంసి మెంబర్స్ యొక్క మొదటి సమావేశాన్ని 29, నాడు మధ్యాహ్నం 2, గంటల నుంచి 4, గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అయితే ఇట్టి ఎన్నికల్లో ప్రతి తరగతి నుండి ముగ్గురు చొప్పున తల్లిదండ్రులను ఎన్నుకుంటారన్నారు. ఇందులో ఒకరు ఎస్సీ లేదా ఎస్టీ ఇంకొకరు బీసీ లేదా మైనార్టీ మూడో వ్యక్తి ఓసీ ఈ ముగ్గురిలో ఇద్దరు మహిళలు ఖచ్చితంగా ఉండాలన్నారు. ఈ విధంగా ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుండి ఐదు తరగతులకు గాను 15, మందిని ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటి నుండి ఏడు తరగతులకు గాను 21, మందిని అదే విధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించి 6, నుండి 8, తరగతిలో గాను 9, మెంబర్స్‌గా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. వీరిలో నుండే చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఎన్నుకుంటారన్నారు. కాల పరిమితి రెండు సంవత్సరాలు వీరితో పాటు ఎక్సాపిషియో సభ్యులుగా ఎక్స్ఫిషర్ సభ్యులుగా స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మరియు సీనియర్ ప్రధానోపాధ్యాయుడు మరియు ఏఎన్ఎం, అంగాన్‌వాడీ కార్యకర్త ఇద్దరు కో ఆపరేట్ సభ్యులు ఉంటారన్నారు. మండలంలో ఉన్నటు వంటి ప్రధానోపాధ్యాయులు అందరికీ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 29,తేది నాడు అట్టి లిస్టును జిల్లా విద్యాధికారికి అందివ్వడం జరుగుతుందని అయన పేర్కొన్నారు,

## రామనామస్మరణతో మార్మోగిన మాచన్‌పల్లి



అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు పూజ చేస్తున్న గ్రామస్థులు

**షాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** శ్రీరామ జన్మభూమిలో భవ్య రామమందిరం నిర్మాణం భారతదేశ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుందని మాచన్‌పల్లి సర్పంచ్ మహేందర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కూతురు మహేందర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... జనవరి 22న బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశంలో ప్రతి ఇంటికి అయోధ్య క్షేత్ర ట్రస్ట్ ద్వారా అక్షింతలు పంపిణీ చేస్తున్నారన్నారు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట తర్వాత అక్షింతలు తలపై వేసుకోవా లని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు మహేందర్, సత్యం, రామస్వామి, రాంచంద్రయ్య, గిరీష్, రాములు, శ్రీశైలం, రాజు, నవీన్, శ్రీను, నరేష్, చంద్, విష్ణు, సుమన్, సంతోష్, నవీన్, నారాయణ, రవి తదితరులు ఉన్నారు.

## సీజ్ చేసిన ఇసుక వేలంపాట : తహసీల్దార్, ఎస్ఐ

**బొంరాస్‌పేట్,జనవరి19,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం మహంతీపూర్ గ్రామంలో అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన 20 ట్రాక్టర్ల ఇసుక డంప్ లను గతవారం ఎస్ఐ శంకర్, రెవేన్యూ సిబ్బంది కలిసి సీజ్ చేయడం జరిగిందని వారు తెలిపారు.సీజ్ చేసిన ఇసుకను శుక్రవారం ఒక టన్నుకు 6వందల చోప్పున వేలంపాట నిర్వహించగా 60వేల5వందల రూపాయలకు వేలంపాటలో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆర్ఐ రవిచారి, ఎఎస్ఐ, పోలీస్,రెవేన్యూ సిబ్బంది,సర్పం చ్ మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.



వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం


CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

**దస్తావేజు (సేల్‌డీడ్) పోయినది**

★ శ్రీ ఆదూరి మల్లారెడ్డి S/o చిన్నప్పరెడ్డి R/o మియాపూర్, హైదరాబాద్ గారికి చెందిన ప్లాట్ దస్తావేజు ఘట్‌కేసర్ సర్వే నం.564లోని ప్లాట్ నం.139, గజాలు: 375, దస్తావేజు నం. (సేల్‌డీడ్) 3140/2023, లింక్ డాక్యుమెంట్ నం.6667/1994 తేది: 18.01.2024 రోజున ఘట్‌కేసర్‌లో పోయినది. దయచేసి దొరికినవారు సెల్: 9700374559 సంప్రదించి అందజేయగలరు. (Ro.No.055043)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING TENDER**

Tenders are invited through e portal for **"Civil and electrical work such as dismantling, Repairing, Distempering, fitting CPVC pipe, and rearrangement of electrical wiring with fitting required equipment's etc. at Quality Control Laboratory (South), Lalaguda,** TS. The Bid may be seen and downloaded from NSC Website https://www.indiaseeds.com/ and NSC e- procurement portal https://indiaseeds.enivida.com/. The last date for submission of Bids is **09.02.2024 at 02.30 P. M. and will be opened on same day at 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site.

No. Engg/Remodelling-QCL/NSC: HYD/23-24 (A BRITTO)
DATED 19.01.2024 REGIONAL MANAGER



బొమ్మరాసిపేట్‌లోని పాఠశాల ఆవరణలో జరిగిన భేటి బచావో-భేటి పడావో కార్యక్రమంలో విద్యార్థినిలతో ప్రతిజ్ఞ చేయించిన దృశ్యం

## ఆడపిల్లలను బ్రతక నిద్దాం..చదవనిద్దాం

### బొమ్మరాసిపేట్‌లో జరిగిన భేటి బచావో..భేటి పడావో కార్యక్రమం

**శామీర్‌పేట, జనవరి 19, ప్రభాతవార్త**

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆడపిల్లలను బ్రతక నిద్దాం-చదవ నిద్దాం (భేటి బచావో-భేటి పడావో) అనే అంశంపై బొమ్మరాసిపేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం (వారోత్సవాలు) పురస్కరించుకుని జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా మహిళా సాధికరాత బృందం సభ్యులు బొమ్మరాసిపేట్ గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలతో భేటి బచావో-భేటి పడావో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్బంగ జిల్లా జెండర్ స్పెషలిస్ట్ వారికి లింగ సమానత్వం, మ్చువల్ హైజీనే, బాల్యవివాహాల చట్టం, ఫోక్సో యాక్ట్, హెల్ప్‌లైన్ నెంబర్స్ 1098పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాంశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాలికలకు, మహిళలకు పలు విషయాలపై వారు అవగాహన కల్పించారు. ఆడపిల్లలను చదివించాలని, అన్ని రంగాలలో రాణించాలని సమానంగ జీవన విధానం కొనసాగాలని వారికి పలు అంశాలపై వారు అవగాహన కల్పించారు.

## రజక సంఘాల చైర్మన్‌గా బస్వరాజ్ శంకర్ ఏకగ్రీవ ఎన్నిక



శామీర్‌పేటలో రజక సంఘాల చైర్మన్ ఎన్నికల సందర్భంగ పాల్గొన్న రజక సంఘాల నాయకులు

**శామీర్‌పేట, జనవరి 19, ప్రభాతవార్త**

రజక సంఘాల చైర్మన్‌గా బస్వరాజ్ శంకర్ ఏకగ్రీవంగ ఎన్నికైనట్లు రజక సంఘం వారు పేర్కొన్నారు. శుక్రవారం శామీర్‌పేటలో జరిగిన రజక సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో చైర్మన్‌గా బస్వరాజ్ శంకర్ ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ రజక సంఘం హక్కులకై, అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. రజకుల సంక్షేమం కోసం కృషి చేస్తానని వారికి వివరించారు. ఈ సమావేశంలో రజక సంఘ మాజీ చైర్మన్ ఆకరాజ్ శ్రీనివాస్, కె.సంపత్, బి.జయరాం, కె.శ్రీనివాస్,డి.రమేశ్, కుమారస్వామి, కనకయ్య, జూపల్లి సాయిలు, జూపల్లి రవి, పంజాగారి అంజనేయులు, పి.రాములు, పి.సంపత్, చంద్రమౌళి పలువురు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### తహసీల్దార్ భవనేశ్వర్

**ధారూర్, జనవరి 19, ప్రభాతవార్త** జనవరి ఒటవ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ భవనేశ్వర్ తెలిపారు. మండలంలోని శనివారం ఆదివారం ప్రతి గ్రామంలో పోలింగ్ కేంద్రాల వద్ద నూతన ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 ఏళ్ల నిండిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. యువతి యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులు ఓటరుజాబితా తో తమ పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉంటారని కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవడానికి ఫారం-6 నింపి తమ బూత్ స్థాయి అధికారికి ఇవ్వాలని కోరారు.

## బిజెపి జిల్లా అధ్యక్షురాలిగా గోదావరి అంజిరెడ్డి

### -శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు

**రామచంద్రాపురం, జనవరి 19, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన గోదావరి అంజిరెడ్డిని పార్టీ నాయకులు శుక్ర వారం శుభాకాంక్షలు తెలిపారు. రామచంద్రాపురం పట్టణ ప్రధాన కార్య దర్శి, శ్రీబాలజీ ఫౌండేషన్ చైర్మన్ బాలరాం గోదావిరి అంజిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి అభినందించారు. గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి మరింతగా ఉన్నతమైన స్థానానికి చేరుకుం టుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి రామచంద్రా పురం ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు జగదీష్, చంద్రశేఖర్, ప్రసాద్, కిషోర్, మోహేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయినగర్ కాలనీలో బస్తీ దర్శన్

**రామచంద్రాపురం, జనవరి 19, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివి జన్ పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీలో శుక్రవారం బస్తీ దర్శన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానిక కార్పొ రేటర్ పుష్పనగేశ్ జిహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఏఈ ప్రభు, విద్యుత్ ఏఈ ప్రశాంత్‌తో కలిసి కాలనీలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పనగేస్ మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్డు, డ్రైనేజీ లైన్‌లు వేయించామన్నారు. మిగిలిపోయి సిసిరోడ్డును వెంటనే వేయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రూ. 3 కోట్లతో నిర్మించిన తీమ్ పార్కులో వాచ్‌మెన్ లేక పార్కు శుభ్రంగా ఉండటం లేదని కాలనీ వాసుల వినతి మేరకు వెంటనే అధికారులకు వాచ్‌మెన్‌ను నియమించాలని ఆమె ఆదేశిం చారు. అక్కడక్కడ రోడ్లు గుంతమయం అయ్యాయని, పాట్ హోల్స్‌ను మూయించాలని కాలనీ వాసుల సూచనల మేరకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు కార్పొరేటర్ సూచించారు. కూలేందుకు సిద్దంగా ఉన్న విద్యుత్ స్థంభాలను వెంటనే మార్చలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శంకర్‌యాదవ్, రాజ్‌కుమార్, ప్రకాశ్, గోవర్ధన్‌రెడ్డి, కుమ్మరి సత్య నారాయణ, రాజు గౌడ్, వీరశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పత్తి సాగుపై అవగాహన

**చౌటకూరు, జనవరి 19, ప్రభాతవార్త:** అధిక సాంద్రత పద్దతిలో పత్తి పంటను సాగు చేస్తే కలిగే లాభాలపై రైతులకు వ్యవసాయాధికారులు క్షేత్ర పర్యటన దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. స్పెషల్ ప్రాజెక్టు హెచ్‌డిపిఎస్, సిఐసిఆర్ నాగపూర్ ఆధ్వర్యంలో నూజివీడు సీడ్స్ (పిన్నర్, సిరి, ఆల్మెత) పత్తి వంగడాలపై, వాటి ఉత్పాదక పత్తి, బరుపై, మొక్కల లక్షణాలపై ప్రాజెక్టు ఏరువాక కేంద్రం సంఘపేట వారు నిర్వహించారు. ఈ సందర్బంగ ఏడిఓ అరుణ మాట్లాడుతూ రైతులు పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ అధిక దిగుబడి పొందాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగులయ్య, ఏఓ చైతన్య, ఏఈఓ ప్రవీణ, వైపి-2 జే రాజశేఖర్, వైపి-1 శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.




సంస్కృతి కళాశాలలో జరిగిన వాల్మీకి ఫారిన్ ఎడ్యుకేషన్ సెషన్‌లో పాల్గొన్న విదేశీ ప్రతినిధులు, డైరక్టర్, ప్రిన్సిపల్

## విదేశీవిద్యపై విద్యార్థులకు వాల్మీకీ అవగాహన తరగతులు

**ఘట్‌కేసర్, జనవరి 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం విదేశీవిద్య, అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాల్మీకీ ఫారిన్ ఎడ్యుకేషన్ ద్వారా కళాశాలలో ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కోసం అంకితమైన కెరీర్ కౌన్సిలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈవ్యూహాత్మక భాగస్వామ్యం, విదేశీ విద్య, సంభావ్య అవకాశాలు, విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించడానికి అవసరమైన మందస్తు అవసరాలపై సమగ్ర జ్ఞానాన్ని అందించడం లక్ష్యంగా ఈతరగతులను నిర్వహించారు. అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించడంలో, చేరికలు, మెరిట్ ఆధారిత అవకాశాలను పెంపొందించడంలో వాల్మీకీ ఫారిన్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యుఎస్‌ఏలోని ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి మార్కెటింగ్, రిక్రూట్‌మెంట్ మేనేజర్ టైలర్ నస్బానమ్ విచ్చేసి విద్యార్థులకు పలు అంశాలను తెలియజేశారు. ప్రతిష్టాత్మకమైన విదేశీ విశ్వవిద్యాలయం నుంచి హజరైన ప్రతినిధులతో విద్యార్థులు నేరుగా పాల్గొనడానికి అవకాశాన్ని కల్పించారు. సీఈఓ నిరుపమాదాస్ పాల్గొని అన్ని వ్యాపార అంశాలను పర్యవేక్షించడంలో కార్యక్రమ నిర్వహణలో కీలకపాత్ర పోషించారు. ఈసందర్భంగా అతిధులను, ప్రతినిధులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ ఎం.రమాకాంత్‌రెడ్డి, ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.ఉదయ్‌కిరణ్, టీపీఓ నీలంసింగ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి



ఘట్‌కేసర్ ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్ర ం అందజేస్తున్న సీఐటియు కార్యదర్శి సబిత, కార్మికులు

**ఘట్‌కేసర్, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్నభోజన బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయు మండల కార్యదర్శి ఎన్.సభితతో పాటు కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు ఘట్‌కేసర్‌లోని ఎంఆర్‌సీ భవనంలో సిబ్బందికి వినతి పత్ర ం అందజేశారు. గత 5 నెలలుగా బిల్లులు, కార్మికులకు వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అప్పులు చేసి వంట చేస్తున్నామని వారు వాపోయారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాధభీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.పుష్ప, ఆర్.శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు ప్రేమలత, భాగ్య, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## టిపియుఎస్ క్యాలెండర్ ఎంపిపి ఆవిష్కరణ



టిపియుఎస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, జనవరి 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టిపియుఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాములు, కృష్ణకుమారీ, పీఈటీ తిరుమల్‌రెడ్డి, ఉపసర్పంచ్ మాయ నరేశ్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో ప్రత్యేక సమావేశం

**కొడంగల్,జనవరి19,ప్రభాతవార్త :** కొడంగల్ మున్సిపల్ పరిధితోపాటు పరిసర గ్రామాల రైతులతో తహసీల్ధార్ విజయ్‌కుమార్ శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్- చించోళి జాతీయ రహదారి బైపాస్ రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్ళు,ఇళ్ల స్థలాలతోపాటు పంటపొలాలు కోల్పోతున్న బాధిత రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు జాతీయ రహదారి విస్తరణ పనులలో కోల్పోతున్న భూములకు సంబందించి నష్టపరిహారం అందించాలని కోరారు.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషిచేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,రెవేన్యూ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి..షాధీముబారక్ చెక్కుల పంపిణీ

**కొడంగల్,జనవరి19,ప్రభాతవార్త :** కొడంగల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణలక్ష్మి, షాధీముబారక్ చెక్కులను కడాప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి,తహసీల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.కొడంగల్, హస్నాబాద్,పెద్దనందిగామ తదితర గ్రామలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నందారం ప్రశాంతు, సంజీవరెడ్డి, రెవేన్యూ అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ

**సిర్గాపూర్, జనవరి 19, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11, 12వ తేదీలలో ఖమ్మంలో టిపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభ గోడపత్రికను శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సంరద్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి 5 సంవత్సరాలకు ఓ మారు నిర్వహించే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాల్సిన అవసరం ఉపాధ్యాయులు, విద్యాభిమానులపై ఉందని గుర్తుచేశారు. మహాసభలకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, దనసిరి అనసూయ(సీతక్క) ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మహాసభల్లో భాగంగా మొదటి రోజు బహిరంగ సభ, ఉపాధ్యాయ మహా ర్యాలీ ఉంటుందని, కార్యక్రమంలో ప్రొఫెసర్ ఖాశీం, ప్రొఫెసర్ బర్రా రమేష్, ఏపీటియఫ్ పూర్వ అధ్యక్షులు ఎర్రంరెడ్డి నర్సింహారెడ్డి, వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్ వేణుగోపాల్, హేతువాద రచయిత్రి చందన చక్రవర్తి, పి ప్రసాద్ ప్రధాన వక్తలుగా హాజరుకానున్నారన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి మహేశ్వరరావు, మండల అధ్యక్షులు ఎంఎ రహీం, ప్రధాన కార్యదర్శి తవుర్యా నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నర్సాపూర్, జనవరి 19, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు నీలి నాగేశ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా నీలి నాగేశ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు సిఎం జీవనజ్యోతి, సురక్షా బీమా, పంటల సాగులో అగ్రిగోన్ పిచికారి, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాలను అమలు చేస్తుందన్నారు.

# కొడంగల్ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

**కొడంగల్,జనవరి19,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి కలెక్టర్ కార్యలయంలోని మినీ కాన్ఫరెన్స్ హల్‌లోకొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిపై శాఖలవారిగాసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరిచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆసుపత్రికి వాటర్‌ప్లాంట్,రెండు అంబులెన్స్‌లు,డయాలసిస్ సెంటర్ అభివృద్ధి,జనరేటర్‌తోపాటు అవసరమైన సిబ్బంది కోసం ప్రతిపాదనలు సిద్దచేయాలని సూచించారు.రోడ్లు,భవనాల శాఖ పంచాయతీ ఇంజనీరింగ్ శాఖల ద్వార అవసరమైన సింగిల్,డబుల్ రోడ్లు,నూతన గ్రామపంచాయతీ భవనాలు,కమ్యూనిటీ భవనాలు,వంతెనలు,అతిధి గృహం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వెనుకబడిన తరగతు సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలు,కళాశాలల భవనాల నిర్మాణం కోసం స్థలాలను కేటాయించాలని రెవేన్యూ అధికారులను ఆదేశించారు.విద్యుత్‌శాఖ ద్వార వ్యవసాయం,డొమెస్టిక్ అవసరాల కోసం కొత్తట్రాన్స్‌ఫర్మర్లు ఏర్పాటు చేయాలన్నారు.ఇరిగేషన్ శాఖ ద్వార సాగునీరు,త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఉద్యానవన శాఖ ద్వార రిసర్చ్‌సెంటర్ ఏర్పాటుకు 50 ఎకరాల భూమి సేకరణ వారం రోజులలో చేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ బలోపేతం చేసేందుకు కూడా చర్యలు చేపట్టాడంతోపాటు, వ్యవసా యశాఖకు సంబంధించిన డిప్లొమా కళాశాల ఏర్పాటుకు నివేదికను అందిం చాలని అధికారులను ఆదేశించారు.కొడంగల్ నియోజకవర్గం జిల్లా స్థాయి తరహాలో అభివృద్ధి చేయడానికిఅవసరమైన ప్రతిపాదనలను సిద్దచేసి కడ ప్రత్యేక అధికారికి సోమవారం వరకు అందించాలని అన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో పనిచేస్తున్న అధికారులు అందరు కూడా పూర్తి బాధ్యతతో చురుకుగా పనిచేయాలని అధికారులకు అయన సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ,ట్రైనీ కలెక్టర్‌నారాయణ అమిత్,కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా శివప్రసాద్

**చిన్నశంకరంపేట,జనవరి 19,ప్రభాతవార్త:** ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా సూరారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపధ్యాయుడు శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పోచయ్య శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం నాపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించినందుకు ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతానని శివప్రసాద్ తెలిపారు. ఉపాధ్యా యుల సమస్యల పట్ల పోరాడుతానని శివప్రసాద్ తెలిపారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**జహీరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ సతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ అస్లాం ఫారుఖ్, ఉపాధ్యాయులు తులసిరాథ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యా ర్థులు ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 22వ తేదీలోగా 18 సంవత్సరాలు నిండినవారు ఓటరుగా పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని, అందుకు అర్హులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటుహక్కు ప్రాధాన్యతను వివరిం చారు. కళాశాలలో విద్యను అందుకుంటున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోసుకేలా చూశామని ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఓటును నమోదు చేసుకోవాలి : తహసీల్దార్ రవీందర్...**

ఈ నెల 20, 21 దినాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రవీందర్ సూచిం చారు. ఫారం 6ను నించి బిఎల్ఒలకు అందచేసి కొత్తగా ఓటును నమోదు చేసుకోవాలన్నారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**కంది, జనవరి 19, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11, 12వ తేదీలలో ఖమ్మంలో నిర్వహించనున్న విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.సోమశేఖర్ పిలుపునిచ్చారు.శుక్రవారం మండలంలోని చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్బంగా సోమశేఖర్ మాట్లాడుతూ టిపిటిఎఫ్ నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోడాడుతోందన్నారు. ఖమ్మంలో నిర్వ హించే మహాసభలో రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలపై చర్చించి వాట పరిష్కారానికి వక్తలచే సూచనలు అందుకుంటామన్నారు. ఉపాధ్యాయులు, విద్యా అభిమానులు మహాసభలకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సోమశేఖర్ సూచించారు.కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి సిద్దేశ్వర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, ఉపాధ్యాయులు జగన్ మోహన్‌రెడ్డి, సంజీవ్, రాము, నర్సింలు, శోభ, మహేష్, నాగేంద్ర, సిఆర్‌పి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**నాగల్‌గిద్ద, జనవరి 19, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయా లని బిఆర్ఎస్ నాయకులు నందుపాటిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాగల్‌గిద్దలో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీ లకు పంపిణి చేసే పాల ప్యాకెట్లపై మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు చిత్రపటాన్ని తీసేయడం దారుణమన్నారు. కాంగ్రెస్ చేసిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు రైతులకు 2 లక్షల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## రైల్వే రిజర్వేషన్ కౌంటర్ పునరుద్ధరించటం సంతోషకరం

**జోగిపేట, జనవరి 19, ప్రభాతవార్త:** జోగిపేట పోస్టాఫీసులో రైల్వే రిజ ర్వేషన్ కౌంటర్ సేవలను పునరుద్ధరింటం సంతోషకరమని జోగిపేట రైల్వే సాధన సమితి అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ గంగా జోగినాథ్ అన్నారు. ఇందుకు సహకరించిన పోస్టల్ శాఖ డిజి, జిల్లా పోస్టాఫీస్ సూప రింటెండెంట్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే రిజర్వేషన్ కౌంటర్ చాలామందికి ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరూ ఆన్‌లైన్లో బుక్‌చేసుకునే పరిస్థితి ఉండదని, రిజర్వేషన్ కౌంటర్‌తో ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు.

## 20,21న కొత్త ఓటర్ నమోదుకు ప్రత్యేక ప్రచారం

**జోగిపేట, జనవరి 19, ప్రభాతవార్త:** ఈ నెల 20,21 తేదీలలో కొత్త ఓటర్‌నమోదుకు ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తున్నట్లు అందోలు ఆర్డీవో పాండు తెలిపారు. ఈ మేరకు బూత్‌లవారీగా బిఎల్‌వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణఖేడ్, జనవరి 19 ప్రభాతవార్త:** మైనార్టీ బాలుర గురుకులంలో ఇంటర్మీడియట్, ఆరవతరగతి, ఏడవ, ఏనిమిదవ, 10వ తరగతిలో చదువు కునేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నారాయణ ఖేడ్ మైనార్టీ గురుకుల బాలుర ప్రిన్సిపాల్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీ డియట్‌లో చదువుకునేందుకు ఎంఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయన్నారు. ఇంటర్మీడియట్‌లో 40 సీట్లకుగాను 30 మైనార్టీలకు,10 సీట్లు నాన్ మైనార్టీ లకు అవకాశం ఉందన్నారు. ఆసక్తిగల వారు ఆన్‌లైన్లో ఫిబ్రవరి ఆరవ తేది వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయం సెల్‌నెం.9440054943, 7995057963లకు సంప్రదించాలని కోరారు

# నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు

### -అబ్కారీ డీటీఎఫ్ సిఐ నరేందర్

**పాపన్నపేట, జనవరి 19, ప్రభాతవార్త:** నిబంధలను అతిక్రమించి కల్లును విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని అబ్కారీ డీటీఎఫ్ సిఐ నరేందర్ హెచ్చరిం చారు. శుక్రవారం మండల పరిధిలోని నార్సింగి శివారులో రోడ్డు పక్కన ల్లు దుకాణంలో సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ నరేందర్ మాట్లాడుతూ లైసెన్సులు ఉన్న దుకాణాల్లో మాత్రమే కల్లును విక్రయించాలని సూచించారు. నిబంధనలకు విరుద్దగా రోడ్డు పక్కలో కల్లు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. అక్రమంగా దుకాణం నిర్వహిస్తున్న గోపాల్ గౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు నరేందర్ పేర్కొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

**సంగారెడ్డి టౌన్, జనవరి 19, ప్రభాతవార్త:** పట్టణంలోని కింది బజార్‌లో శుక్రవారం ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి వాహనాలను తనిఖీ చేశారు. అటుగా వెళు తున్న వాహనాలను తనిఖీ చేయగా 7 మంది మద్యం తాగి వాహనాలు తోలుతున్నట్లు ఎస్ఐ గుర్తించి వాహనచోదకులపై కేసులు నమోదు చేసి కోర్టు లో హాజరు పర్చామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన ఒక్కొక్కరికి రూ. 10 చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.




మేడ్చల్ జిల్లా రైతు సంఘం సమావేశంలో రైతు సంఘం సభ్యత్వంను అందజేసిన మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్,పాల్గొన్న నాయకులు నిమ్మల నర్సింహ్మా, సామల వెంకట్‌రెడ్డి, పలువురు నాయకులు

# రైతు రుణ మాఫీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

### మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త**

రైతు రుణ మాఫీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు డిజి సాయిలుగౌడ్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలో పరిధిలో జిల్లా రైతు సంఘం కార్యవర్గ సమావేశం నిమ్మల నర్సింహులు అధ్యక్షతన జరిగింది. యాప్రాల్‌లోని పార్టీ ఆఫీస్‌లో జరిగిన జిల్లా రైతు సంఘం కార్యవర్గ సమావేశంలో జిల్లా సిపిఐ కార్యదర్శి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు డిజి సాయిలుగౌడ్, ప్రధాన కార్యదర్శి సామల వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శిలు జంగయ్య, మాచర్ల కనకయ్య, కోశాధికారి చంద్రయ్య, మండల నాయకులు సహదేవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరతను ప్రభుత్వం తక్షణమే అందజేయాలని ఈ సమావేశంలో తీర్మాణం చేయటం జరిగిందన్నారు. కౌలు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం కోరుతుందన్నారు. రైతాంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర రైతు సంఘం 2024సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టటం జరిగిందన్నారు. ఈ నెలాఖరు వరకు రైతు సంఘం సభ్యత్వంను పూర్తి చేయాలని రాష్ట్ర సంఘం సూచనల మేరకు జిల్లా రైతు సంఘ సమావేశంలో నిర్ణయించటం జరిగిందని అన్నారు. రైతు సంఘం అధ్యక్ష,కార్యదర్శులు పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సింహులు, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సామల వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శిలు జంగయ్య, మాచర్ల కనకయ్య, కోశాధికారి చంద్రయ్య, మండల నాయకులు సహదేవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్, జిల్లా అర్బన్ అధ్యక్షులుగా (ఇరువురు) రెండవ సారి నియామకం



మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులుగా పి.విక్రమ్‌రెడ్డి రెండవ సారి నియమితులు కావటంతో అభినందనలు అందుకున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులుగా పి.విక్రమ్‌రెడ్డి, జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులుగా పి.హరీశ్‌రెడ్డిలు (ఇరువురు) రెండవ సారి నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల బిజెపి అధ్యక్షులను నియమిస్తూ మేడ్చల్ జిల్లా రూరల్‌కు, జిల్లా అర్బన్‌కు కూడ ఉన్న వారినే మరోసారి అవకాశం ఇస్తూ జిల్లా అధ్యక్షులుగా ఆయన నియమించారు. జిల్లా బిజెపి శ్రేణులు వారి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ముందు జిల్లాలకు బిజెపి అధ్యక్షుల నియమించటం ప్రాధాన్యతను సంతరించుకుంది. బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు,ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆ ఇరువురు జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డిని, పి.హరీశ్‌రెడ్డిలను సన్మానించి ఆయన అభినందించారు. ఆయనతో పాటు పలువురు బిజెపి నాయకులు కూడ సన్మానించి అభినందనలు తెలియజేశారు.



మేడ్చల్ జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులుగా నియమితులైన పి.హరీశ్‌రెడ్డిని సన్మానించి అభినందించిన రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి

## జోగిపేటలో కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన

**జోగిపేట, జనవరి 19, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై శుక్రవారంనాడు జోగిపేటలో అవగాహన కల్పిం చారు. జోగిపేటలోని క్లాక్‌టవర్‌వద్ద శిబిరాన్ని ఏర్పాటుచేసి కేంద్ర ప్రభు త్వం ద్వారా అమలవుతున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఏయే పథకాల ద్వారా ఏలాంటి లబ్ది చేకూరుతుందనే విషయాలను ఇందులో వివరించారు. ప్రధానమంత్రి వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్‌మేనేజర్ శ్రావణి, మంజీరా బ్యాంకు గిరిబాబు, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నారాయణ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వినయ్, టిఎంసి బిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేలిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**సిర్గాపూర్, జనవరి 19, ప్రభాతవార్త:** మండలంలోని వాసర్ గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ (సిటి) పేలి పోయింది. ట్రాన్స్ ఫార్మర్ పేలిన సందర్భంగా పెద్ద ఎత్తున శబ్దం రావడం తో ప్రజలు ఉలిక్కిపడ్డారు. పేలిన విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ ముక్కలు ముక్కలుగా పతంగుల్లా ఎగిరిపడ్డాయి. ట్రాన్స్‌ఫార్మర్ పేలిన సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదాలు జరగకపోవడంతో అధికారులతో పాటు ప్రజలు ఊపరి పీల్చుకున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవడంతో మండలంలోని 28 గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ లైన్‌మెన్ జైపాల్ పేర్కొన్నారు.